[2023] 4 ఎ స్. సి.ఆర్. 1124

నాగరత్నం

వర్సెస్

రాష్ట్రం ఇన్స్పెక్టర్ అఫ్ పోలీసు ద్వారా

(క్రిమినల్ అప్పీలు నెంబరు 1389 ఆఫ్ 2023

ది. 4 వ తేది, మే, 2023

[అజయ్ రస్తోగి మరియు అహసనుద్దిన్ అమానుల్లా, జె.జె.]

ముందస్తు విడుదల - అప్పీలుదారుకు 'ఎస్' అనే వ్యక్తీ తో అక్రమ సంబంధం ఉండేది. అతను ఆమెను తరచుగా బెదిరించేవాడు – అప్పీలుదారు తన పిల్లలతో పాటుగా ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయం తీసుకుంది – అప్పీలుదారు అనంతరం జీవించినది - పిల్లలు మరణించారు – విచారణ జరిపిన న్యాయస్థానం సెక్షన్ 302 మరియు 309 ఐ.పి.సి. క్రింద దోషిగా నిర్ణయించారు – హైకోర్ట్ అప్పీలు పాక్షికంగా అనుమతించి, సెక్షన్ 309 ఐ.పి.సి. క్రింద అప్పీలుదరుని నిర్దోషిగా మరియు సెక్షన్ 302 ఐ.పి.సి. క్రింద దోషిగా వేసి శిక్షను సమర్ధించింది - 20 సంవత్సరాలు శిక్షను అనుభవించిన అప్పీలుదారు ముందస్తు విడుదలకు అర్జీ పెట్టుకుంది. – కాని దాన్ని రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించింది – అభిప్రాయ పడింది – అప్పీలుదారు తన పిల్లలకు విషం పెట్టేటప్పుడు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురైంది – అప్పీలుదారు తన అక్రమ సంబధాన్ని ఎటువంటి అడ్డంకి లేకుండా ఉండటం కోసం తన పిల్లల్నిద్దర్నీ అడ్డు తొలగించుకునేందుకు క్రూరమ్గా మరియు పాశవికంగా హత్య చేసిందని, అందువల్ల ప్రభుత్వం ముందస్తు విడుదల అర్జీని తిరస్కరించింది – అయితే, అప్పీలుదారు తన పిల్లల్ని తన అక్రమ సంబధం కొనసాగించటం కోసం హత్య చేయలేదని న్యాయస్థానం అభిప్రాయ పడింది – అందుకు విరుద్ధంగా, ఆమె తన ప్రియుడితో అక్రమ సంబధం కొనసాగించాలని కాదని, తన పిల్లలతో పాటు ఆత్మహత్యకు యత్నించిందని అంతే కాకుండా ఆమె తన ప్రియుడితో గొడవపడటం వల్ల నిరాశ చెంది మరియు విరక్తి చెందింది – అప్పీలుదారు స్వయంగా తన ప్రాణాలు

తీసుకోబోయిందని కాని చివరి క్షణంలో ఆమె మేనకోడలు వచ్చి రక్షించింది – ముందస్తు విడుదల చేస్తూ రాష్ట్రస్థాయి కమిటీ యొక్క సిఫారసును ప్రభుత్వం తిరస్కరించటం సరైన కారణం/ సమర్థనీయమైన కారణము కాదని – అందువల్ల, ప్రభుత్వ ఉత్తర్వు రద్దు చేయటమైనది – ముందస్తు విడుదలకు అప్పీలుదారు అర్హురాలని – అప్పీలుదారును విడుదల చేయాలనీ ఆదేసిన్చాతమైనది – శిక్షాస్మృతి, 1860 – సెక్షన్ 302 మరియు 309.

అప్పీలు పరిష్కరిస్తూ, న్యాయస్థానం అభిప్రాయపడింది.

1. ముందస్తు విడుదల విషయానికి సంబధించి, జీవిత ఖైదీల విషయంలో, కనీసం పదేళ్ళ జైలు శిక్ష అనుభవించిన ఖైదీలను ముందస్తు విడుదల చేయవచ్చే విషయంలో 25.02.2018 నాటికి ఎటువంటి వివాదం లేదు మరియు అటువంటి ప్రయోజనం కోసం జీ.వో. (ఎం.ఎస్.) నెంబరు 64 ది. 01..02.2018 ప్రకారం ఒక రాష్ట్రస్థాయి కమిటీకి, సిఫార్సులు చేసే అధికారం ఉంది. ప్రస్తుత కేసులో, అప్పీలుదారు తన అక్రమ సంబధం ఎటువంటి ఆటంకం లేకుండా కొనసాగిన్చటం కోసం తన ఇద్దరు కుమారులకు విషం పెట్టి క్రూరమ్గా మరియు పాశవికంగా హత్య చేసిందని అప్పీలుదారు ముందస్తు విడుదలకు రాష్ట్రస్థాయి కమిటీ సిఫార్సును ప్రభుత్వం తిరస్కరించింది. [పేరా 16] [1135ఎ-బి].

2. ఇక్కడ ఆపుతూ, అప్పీలుదారు తన అక్రమ సంబధం కొనసాగింపు కోసం తన పిల్లల్ని హత్య చేయలేదని, న్యాయస్థానం అభిప్రాయ పడింది. అందుకు విరుద్ధంగా ఆమె తన ప్రియుడితో అక్రమ సంబంధం కొనసాగించాలని కాదని, తన పిల్లలతో పాటు ఆత్మహత్యకు యత్నించిందని, అంతే కాకుండా ఆమె తన ప్రియుడితో గొడవపడటం వల్ల నిరాశ మరియు విరక్తి చెందింది. ఈ న్యాయస్థానం సమాజానికి నీతిశాస్త్రం మరియు నైతికతల మీద ప్రభోదించే సంస్థ కాదని, ఈ విషయంలో న్యాయశాస్త్ర నియమం ఉనికికి కట్టుబడి అంతకు మించి ఇంకేమి చెప్పలేమన్నారు. [పేరా 17] [1135-సీ-డీ]

3. ఇది చెప్పాక, ఈ నేరాన్ని ‘‘క్రూరం మరియు పాశవికం’’ అని వర్గీకరించలేము ఎందుకంటే అప్పీలుదారు స్వయంగా తన ప్రాణాలు తీసుకోబోయిందని కాని చివరి క్షణంలో

ఆమె మేనకోడలు వచ్చి రక్షించింది. అంతేకాకుండా, 16.02.2018 నాటి లెటర్ నెంబర్ 4369/ పి.ఎస్. 1/2018 ద్వారా అడిషినల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్/ జైళ్ళ ఇన్స్పెక్టర్ జనరల్ పంపిన రాష్ట్రస్థాయి కమిటీ సిఫార్సులో ఆమె తిరుగులేని ప్రతిబింబ ప్రవర్తనతో పాటు ఇప్పటికే ఆమె అనుభవించిన సుదీర్ఘ జైలు శిక్షను కూడా పేర్కొంది [పేరా 18] [1135- ఇ].

4. అందువల్ల, అప్పీలుదారు ముందస్తు విడుదలకు రాష్ట్రస్థాయి కమిటీ సిఫార్సును ప్రభుత్వం ఆమోదించక పోవటానికి సరైన కారణం/సమర్థనీయమైన ఆధారం లేదని ఈ న్యాయస్థానం భావిస్తోంది. ఈ నేరం గురించి, ఈ న్యాయస్థానం పట్టించికోక పోలేదు , అప్పీలుదారు (తల్లి) ఇప్పటికే విధి యొక్క క్రూరమైన చేతుల్లో శిక్షింప బడిందన్నారు. అందువల్ల న్యాయస్థానం ఈ పరిధిలోకి వెళ్ళకుండా తప్పించుకోవాలను కుంటోందన్నారు. [పేరా 19] [1135- ఎఫ్].

5. తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం యొక్క జి.ఓ. (డి) నెంబర్ 1127 ది.24.09.2019 హోం శాఖ (కారాగారం –IV), అప్పీలుదారు ముందస్తు విడుదల చేయాలనే అభ్యర్థనను తిరస్కరిస్తూ ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి సంతకంతో ఉన్న ఉత్తర్వును రద్దు చేయటమైనది. [పేరా 20] [1135- జి.హెచ్].

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వర్సెస్ రాయవరపు పున్నయ్య (1976) 4 ఎస్. సి. సి. 382 : [1977] 1 ఎస్.సి.ఆర్. 601, ఉత్తరాఖండ్ రాష్ట్రం వర్సెస్ సచేంద్ర సింగ్ రావత్, (2022) 4 ఎస్.సి.సి. 227 – సూచించబడిన

గురుస్వామి పిళ్ళై వర్సెస్ రాష్ట్రం 1991 (1) ఎం.డబ్ల్యు.ఎన్. (క్రిమినల్) 153; సుయంబుక్కని వర్సెస్ రాష్ట్రం 1989 ఎస్.సీ.సీ. ఆన్లైన్ మద్రాస్ 481 – సూచించబడిన

కోర్టు తీర్పుల సూచన

[1977] 1 ఎస్.సి.అర్. 601 సూచించబడిన పేరా 114 నేర అప్పీలు అధికార పరిధి : క్రిమినల్ అప్పీలు నెం. 1389 ఆఫ్ 2023.

మద్రాస్ హైకోర్ట్, మదురై యొక్క తీర్పు మరియు ఉత్తర్వు, 05.08.2019 నాటి సి.ఆర్.ఎల్. ఏ.ఎం.డి. సెంబర్ 186 ఆఫ్ 2019 నుండి.

నాగముత్తు, సీనియర్ అడ్వకేట్, ఎస్. ప్రభు రామ సుబ్రమణియన్, రఘునాధ సేతుపతి బి., భారతి మోహన్ ఎం., కుమారి ప్రియ ఆర్., ఎస్. శబరి బాల పాండ్యన్, అవినాష్ కుమార్, వైరావన్, సుధాకర్, వికాస్, అప్పీలుదారు తరపున అడ్వకేట్లు డా. జోసెఫ్ అరిస్టాటిల్ ఎన్ , కుమారి వైదేహి రస్తోగి, ప్రతివాది తరపు అడ్వోకేట్లు.

కోర్టు యొక్క తీర్పు ఇచ్చినవారు

అహసనుద్దిన్ అమానుల్లా, జె.

1. అప్పీలు చేయుటకు అనుమతి మంజూరు చేయటమైన

2. ప్రస్తుత అప్పీలు మద్రాస్ హైకోర్ట్ యొక్క మధురై బెంచ్ (ఇక ముందు 'హైకోర్ట్' గా సూచింప బడుతుంది) యొక్క క్రిమినల్ అప్పీలు (ఎం.డి) సెంబరు 186 ఆఫ్ 2019 పాక్షికంగా అనుమతి ఇస్తూ ది.05.08.2019 న చెప్పిన తుది తీర్పు మరియు ఉత్తర్వు (ఇక ముందు ''సవాలు చేసిన తీర్పు'' గా సూచింపబడుతుంది) వ్యతిరేకంగా అప్పీలుదారు దాఖలు చేసింది.

<u>వాస్తవిక పట్టకం:</u>

3. అప్పీలుదారుకి సురేష్ అనే వ్యక్తితో అక్రమ సంబధం ఉంది, తరచూ అతను ఆమెను వేధిస్తూ ఉండేవాడు. దాంతో ఆమె తన పిల్లలతో సహా ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయం తీసుకుంది. తదనుగుణంగా ఆమె మొక్కలకు వాడే పురుగుమందు కొనుక్కొచ్చి, తన కవల పిల్లలు రామర్ మరియు లక్ష్మణ్ కి త్రాగించింది. అటుతర్వాత అప్పీలుదారు ఆ పురుగుమందుని ఒక లోటాలో త్రాగుదామని పోసుకుంది, ఈ లోపు ఆమె మేనకోడలు దాన్ని క్రిందకు తోసేసింది. అయినప్పటికీ, దురదృష్టవశాత్తు, ఆ పిల్లలు హాస్పిటల్కు చేరేలోపే మరణించినట్లుగా నిర్ధారించబడి, సెంపట్టి పోలీసు స్టేషన్ లో భారత శిక్షాస్మృతి (ఇక ముందు ఐ.పి.సీ. గా సూచింపబడుతుంది) సెక్షన్ 302 క్రింద కేసు కట్టేందుకు దారి తీసింది.

4. విచారణ అనంతరం ప్రాజ్ఞా అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జ్ (ఫాస్ట్ ట్రాక్ కోర్ట్), దిండిగల్ 10.01.2005 న తమ తీర్పు మరియు ఆదేశాల ద్వారా సెషన్స్ కేసు సెం. 92 ఆఫ్

2004 ద్వారా అప్పీలుదారు సెక్షన్ 302 మరియు 309 ఐ.పి.సీ. ప్రకారం దోషి గా నిర్ణయించి, జీవిత ఖైదు విధించారు. ప్రతి నేరానికి రూ.5,000/- అనగా మొత్తం రూ.10,000/- జరిమనా విధిస్తూ, ఆత్మహత్యా ప్రయత్నం చెసినందుకు ఒక ఏడాది సాధారణ జైలు శిక్ష, మరియు రూ.1,000/- జరిమాన విధించారు. ఒక వేళ జరిమానా కట్టకపోతే, సెక్షన్ 309 ఐ.పి.సి. నేరానికి గాను మూడు నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని తీర్పు చెప్పారు.

5. హైకోర్ట్ అప్పీల్ పాక్షికంగా అనుమతించి, సెక్షన్ 309 ఐ.పి.సి. క్రింద అప్పీలుదారుని నిర్దోషి గా నిర్ణయించి, సెక్షన్ 302 ఐ.పి.సి. క్రింద దోషిగా నిర్ణయించి శిక్షను ఖరారు చేసింది.

6. ఆప్పీలుదారు 20 ఏళ్ళు శిక్ష అనుభవించాక ముందు విడుదలకు ధరఖాస్తు చేసింది. కాని, రాష్ట్రస్థాయి కమిటీ సిఫర్సును, ఆమె చేసిన క్రూరమైన మరియు పశవికమైన నేరం(లు) స్వభావాన్ని పరిగణలోకి తీసుకొని తమిళనాదు రాష్ట్ర ప్రభుత్వం 24.09.2019 నాటి జీ.వో. (డి) నెం.1127 ద్వారా తిరస్కరించింది.

<u>అప్పీలుదారు తరపున వాదనలు:</u>

7. అప్పీలుదారు తరపున ప్రాజ్ఞ సీనియర్ న్యాయవాది వాదిస్తూ, ఆమె ఒకవేళ తన పిల్లలతో సహా విషమింగి ఆత్మహత్య చేసుకోవాలనుకున్నా, అది కేవలం క్షణికావేశంలో జరిగిందని, అది సెక్షన్ 300 ఐ.పి.సి. మినహాయింపు-1 పరిధిలోకి వస్తుందన్నారు. ఇంకా అప్పీలుదారు ఒక తల్లి అయిఉండి తన పిల్లలిద్దరితో సహా కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకోవాలనే తీవ్రమైన నిర్ణయం తీసుకోవటం సెక్షన్ 300 ఐ.పి.సి., మినహాయింపు 1 క్రింద వచే సన్నగిల్ల చేసే పరిస్థితి అని వాదించారు. మరియు తల్లి రక్షింపబడి/తప్పించుకొని, పిల్లలు చనిపోయినప్పుడు, అది ఐ.పి.సి. సెక్షన్ 304, భాగం-1 క్రింద శిక్షార్హం అవుతుందన్నారు. ఈ సందర్భంలో, వారు తమ తరపున వాదనలకు మద్దతుగా, మద్రాసు హికోర్టు ద్విసభ్య ధర్మాసనం తీర్పులు, గురుస్వామి పిళ్లై వర్సెస్ రాష్ట్రం, 1991 (1) ఎం.డబ్ల్యూ.ఎన్. (క్రిమినల్) 153 మరియు సుయంబుక్కాని వర్సెస్ రాష్ట్రం, 1989 ఎస్.సి.సి. ఆన్లైన్ మద్రాస్ 481 పై ఆధారపడ్డారు.

8. ప్రత్యామ్నాయంగా, ప్రాజ్ఞా సీనియర్ న్యాయవాది వాదిస్తూ, అప్పీలుదారుకి కనీసం ఆవిడకు 01.02.2018 నాటి జీ.వో.(ఎం.ఎస్.) నెం. 64 హోంశాఖ (కారాగారం-4) యొక్క ప్రయోజనమైన కల్పించాలన్నారు, సుదీర్ఘ నిర్బంధం మరియు 16.02.2018 న జిల్లా అధికారులు మరియు జైళ్ళశాఖతో కూడిన రాష్ట్ర స్థాయి కమిటీ [అడిషినల్ డైరక్టర్ జనరల్ ఆఫ్ పొలీసు/ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ యొక్క లెటర్ నెం.4369/పి.ఎస్ 1/2018 యొక్క ప్రస్తావనలో అప్పీలుదారు యొక్క సానుకూల ప్రవర్తన మరియు సుదీర్ఘ నిర్బంధం కారణంగా విడుదల చేయాలని సిఫార్సు చేసిందని మరియు నేరం చాల క్రూరంగా మరియు పాశవికంగా జరిగింది కాబట్టి ముందస్తు విడుదలను తిరస్కరిస్తూ తమిళనాదు ప్రభుత్వ 24.09.2019 నాటి జీ.వో.(డి) నెం.1127 ను పరిగణిస్తూ, ఈ న్యాయస్థానం జోక్యం చేసుకోవాలని వాదించారు.

ప్రతివాది - రాష్ట్రం తరపున వాదనలు:

9. ఏకైక ప్రతివాది - రాష్ట్రం తరపున ప్రాజ్ఞా న్యాయవాది వారి అభ్యర్థనలు పూర్తిగా వ్యతిరేకిస్తూ అప్పీలుదారు యొక్క చర్య(లు) చాల క్రూరంగా మరియు పాశవికమైనవని, చిన్న పిల్లలకు విషం పెట్టి చంపటం వల్ల అప్పీలుదారు ముందస్తు విడుదలను తిరస్కరిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైనదన్నారు. కేసు యోగ్యతలన్నీ జాగ్రత్తగా పరిశీలించాక, విచారణ జరిపిన న్యాస్థానం మరియు హైకోర్ట్ సెక్షన్ 302 ఐ.పి.సి. ప్రకారం దోషిగా నిర్ణయించటం సబబేనని వాదించారు.

విశ్లేషణ, తర్కము మరియు ముగింపు:

10. ఈ విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించాక, ఈ న్యాయస్తానానికి అప్పీలుదారు, తన కొడుకులిద్దరికి విషం పెట్టినప్పుడు, తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురయినట్లు స్పష్టంగా ప్రతిబింబిస్తోంది. అయినప్పటికీ అప్పీలుదారు తరపున వాదించిన ప్రాజ్ఞా సీనియర్ న్యాయవాది ఎంత ప్రయత్నించినప్పటికీ, ఈ కేసును హత్యకిందకి రాని శిక్షించదగిన హత్యానేరం పరిధిలోకి తీసుకురావటం కష్టం.

11. ఇంకా ముందుకు సాగే ముందు, సెక్షన్లు 299, 300, 302 మరియు 304 ఐ.పి.సి. ఈ క్రింది విధంగా పునఃసమీక్షించటం ఉపయోగంగా ఉంటుంది.

`` **299. ఉద్దేశ్యపూర్వక హత్య (Culpable Homicide)**: ప్రాణము తీయాలనే ఉద్దేశ్యముతోగాని, మరణము సంభవించునంతటి తీవ్రమైన గాయము కలిగించవలననే ఉద్దేశ్యముతో గాని, తాను చేసిన చర్యవలన మరణం సంభవించుటకు అవకాసము కలదని తెలిసికూడా, అట్టి చర్యను చేయుట ద్వారా మరణమును కలిగించు వ్యక్తి ఎవరైనను, హత్యాపరాధ నేరమును చేసినట్లుగా మరిగణింపబడును."

ఉదాహరణలు

(ఎ) ఇతరుల ప్రణము తీయాలనే ఉద్దేశ్యముతో ఒక గుంటపై 'ఎ ' అను వ్యక్తి కర్రలను పేర్చి దానిపై గడ్డి, మట్టి పరిచినాడు. అట్లు చేయుటవలన గుంటలోపడి మరణించుటకు అవకాశమున్నదని అతనికి తెలుసు. 'జడ్' అనునతడు అది గట్టినేల అని దానిపై నడచి, గుంటలో పడి మరణించెను. "ఎ" ప్రాణముతీయుట అను నేరమును చేసిన వాడగును.

(బి) ఒక పొద వెనుక 'జడ్' అను వ్యక్తి ఉన్నాడని 'ఎ ' కు తెలియును. కాని 'బి ' కి ఆ విషయము తెలియదు. 'ఏ 'జడ్' కు మరణము కలిగించు ఉద్దేశ్యముతో, లేక 'జడ్' మరణించుటకు అవకాశము కలదని తెలిసికూడా పొదలోకి తుపాకీ కాల్చవలసిందిగా 'బి ' ని తుపాకీని కాల్చును. 'జడ్' మరణించును. ఇక్కడ 'బి ' నేరమునుకు దోషికాడు. కాని 'ఎ ' ప్రాణమును తీయుట అను నేరమును చేసినవాడగును.

(సి) 'ఎ ' అను వ్యక్తి ఒక పక్షిని చంపి దానిని కాజేయాలనే ఉద్దేశ్యంతో ఒక వ్యక్తిపై తుపాకీ కాల్చును. కాని ఆ పొద వెనుకనున్న 'బి ' అను వ్యక్తి చనిపోవును. 'బి ' పొద వెనుక ఉన్నట్లు 'ఎ ' కు తెలియదు. ఇక్కడ 'ఎ ' చట్ట విరుద్ధమైన చేస్తున్నప్పటికీ, మనిషిని కావాలని చంపుట అను నేరమునకు దోషికాడు. ఎందుకనగా 'బి ' ని చంపాలనే ఉద్దేశ్యము అతనికి లేదు లేక అట్టి

చర్య చేయుట వలన మరణము సంభవించుటకు అవకాశముందని కూడా అతనికి తెలియదు కాబట్టి.

వివరణ 1: అంగవైకల్యముతోగాని, వ్యాధితోగాని లేక శారీరక బలహీనతతో గాని బాధపడుచున్న వ్యక్తికి శారీరకముగా గాయం కలిగించి, తద్వారా మరణము సత్వరముగా కలుగుటకు కారణమగు వ్యక్తి, అతని మరణమునకు కారణమైన వాడుగ పరిగణింపబడును.
వివరణ 2: సకాలములో సరైన వైద్య సదుపాయము, నైపుణ్యము గల చికిత్స చేసినట్లయితే, ఆట్టి మరణమును నివారించగలదైనప్పటికీ, శారీరక గాయము వలన మరణము సంభవించినట్లైతే శారీరక గాయము కలిగించిన వ్యక్తి, అతని మరణమునకు కారణమైన వాడుగా పరిగణించబడును.

వివరణ 3 : తల్లి గర్భములో నుండగా శిశువును చంపుట ప్రాణము తీయుటగా పరిగణింపబడును. కాని, ఆ శిశువు యొక్క ఏదేని శరీర భాగము తల్లి గర్భము నుండి బయటకు వచ్చిన తరువాత ఆ శిశువు శ్వాసించకపొయినా లేక పూర్తిగా జన్మించక పోయినా, ఆ జీవమున్న శిశువు మరణమునకు కారణమైతే, ప్రాణము తీసినట్లుగానే పరిగణింపబడును.

300. హత్య:
ఇందు ఇటు పిమ్మట మినహాయించబడిన సందర్భములలో తప్ప, మరణము కలగాలనే ఉద్దేశ్యముతో చేయబడిన చర్య వలన మరణము కలగాలనే ఉద్దేశ్యముతో చేయబడిన చర్య వలన మరణము సంభవించినట్లయితే, ప్రాణముతీయుట హత్య గానే పరిగణింపబడును; లేక

రెండవది: ఒక వ్యక్తికి తాను తలపెట్టిన హాని వలన, మరణము సంభవించుటకు అవకాశము కలదని నేరస్థునికి తెలిసి కూడా, శారీరక గాయము కలిగించాలనే ఉద్దేశ్యముతో చేయబడు చర్య హత్య గానే పరిగణింపబడును; లేక

మూడవది: ఎవరైనా వ్యక్తికి శారీరక గాయము కలిగించాలనే ఉద్దేశ్యముతో మరియు సాధారణ స్వాభావిక పరిస్థితులలో మరణము సంభవించుటకు అవకాశము గల శారీరక గాయము కలిగించు చర్య హత్య గానే పరిగణించబడును; లేక

నాలుగవది: తాను చేయు చర్య మరణము సంభవించునంతటి అత్యంత ప్రమాదమైనట్టిదని, లేక అట్టి శారీరక గాయము వలన మరణము సంభవించుటకు అవకాశము కలదని తెలిసి కూడా, పైన పేర్కొనబడిన విధముగా మరణము సంభవించు లేక తీవ్ర గాయము కలిగించు చర్యను చేసినట్లయితే, అది హత్య గానే పరిగణింపబడును.

ఉదాహరణలు

(ఎ) "జడ్" ను చంపాలనే ఉద్దేశ్యముతోనే 'ఎ ' తుపాకీ పేల్చెను. తత్ఫలితముగా "జడ్' మరణించెను. "ఎ" హత్య చేసినవాడగును.

బి) "జడ్" తన శరీరముపై దెబ్బ తగిలినచో మరణము సంభవించుతకు అవకాశము గల వ్యాధితో బధపడుచున్నాడని తెలిసియుండియు, 'ఎ ' అతనికి గాయము కలిగించాలనే ఉద్దేశ్యముతో అతనిని కొట్టెను. ఆ దెబ్బకు "జడ్" మరణించెను. సాధారణ పరిస్థితులలో ఆరోగ్యవంతుడైన వ్యక్తికి మరణము సంభవించగల దెబ్బ కాకపోయినప్పటికీ 'ఎ ' హత్య చేసినందుకు దోషియగును. అయితే "ఎ" , "జడ్" అటువంటి తీవ్రమైన వ్యధితో బాధపడుతున్నాడని తెలియక, సాధారణ స్వాభావిక పరిస్థితులలో ఆరోగ్యవంతుడైన వ్యక్తికి మరణము కలిగించను దెబ్బను కొట్టినప్పుడు, "జడ్" మరణించినప్పుడు, 'ఎ ' హత్యా నేరమునకు దోషి కాడు. ఇక్కడ 'ఏ శారీరక గాయము కలిగించు ఉద్దేశ్యము కలిగి యున్నా, అతనిని చంపాలనే ఉద్దెశ్యము కాని, లేక సాధారణ పరిస్థితుల్లో మరణము కలిగించునంత తీవ్ర గాయము కలిగించు ఉద్దేశ్యము లేనందున, అతను దోషి కాడు.

(సి) సాధారణ స్వాభావిక పరిస్థితులలో ఒక వ్యక్తికి మరణము కలిగించునంతటి గాయమును 'ఎ ' అను వ్యక్తి, 'జడ్' అను వ్యక్తికి కత్తి గాటు లేక కర్ర దెబ్బ ద్వారా బుద్ధి పూర్వకముగా

కలుగజేసెను. తత్ఫలితముగా 'జడ్' చనిపోవును. ఇక్కడ 'జడ్' ను చంపాలనే ఉద్దేశ్యము లేకపొయినప్పటికీ, 'ఎ ' హత్యా నేరమునకు దోషియగును.

(డి) 'ఎ ' అను వ్యక్తి ఏ కారణము లేకుండానే, గుళ్ళతో నింపబడిన తుపాకీతో ఒక గుంపు పై కాల్పులు జరిపెను. ఆ గుంపులో ఒక వ్యక్తి చనిపోయెను. ఆ గుంపులోని ఫలనా వ్యక్తిని చంపాలనే ముందుగా తయారు చెసుకున్న పథకము లేనప్పటికీ, 'ఎ ' హత్యా నేరమునకు దోషియగును.

మినహాయింపు: ప్రాణములు హరించుట హత్యకానప్పుడు, ఒక వ్యక్తి తీవ్రమైన క్షణికోద్రేకములో, తనను తాను నిగ్రహించుకోలేక, తనను రెచ్చగొట్టిన వ్యక్తి మరణమునకు కారకుడైన పొరపాటు వలన గాని, ప్రమాదవశాత్తు గాని మరియు వ్యక్తి యొక్క మరణమునకు కారకుడైనా, ఆ నేరస్థుడు ఆ విధముగా ప్రాణమును తీయుట హత్య చేసినట్లు గానే పరిగణింప బడదు.

పై మినహాయింపు ఈ క్రింది నిబంధనలకు లోబడి ఉంటుంది.

మొదటిది:- ఎదుటి వ్యక్తిని చంపాలని గాని, హాని చేయాలని గాని, తలంపుతో నేరస్థునిచే బుద్ధి పుర్వకముగా రెచ్చ గొట్టబడని క్షణికోద్రేకము కానప్పుడు;

రెండవది:- చట్టముననుసరించి లేదా ప్రభుత్వోద్యోగి తన విధులను చట్టబద్ధముగా నిర్వర్తించు క్రమంలో ఏదైనా చర్య చెయుట ద్వారా కలుగు క్షణికోద్రేకము కానప్పుడు.

మూడవది:- చట్టబద్ధముగా ఆత్మరక్షణ హక్కులో చేయబడి చర్య ద్వారా కలుగు క్షణికోద్రేకము కానప్పుడు.

వివరణ:- రెచ్చగొట్టుట వలన కలుగు క్షణికోద్రేకము హత్యానేరము జరుగుటను నివారించునంతటి తీవ్రమైనదా, అనునది వివాదాస్పద అంశమగును.

ఉదాహరణలు

(ఎ) ‘ఎ’ అను వ్యక్తిని 'జడ్' రెచ్చగొట్టుటచే కొపోద్రిక్తుడై, ఆ క్షణికోద్రేకములో 'జడ్' కుమరుడైన 'వై' ని చంపును. ఆ బాలుని మరణము, ఆ బాలుడు రెచ్చగొట్టుట వలన జరిగినది కాదు. మరియు అట్లు క్షణికోద్రేకములో ఆ బాలుని మరణము ప్రమాదవశాత్తు, దురదృష్టవశాత్తు జరిగినది కాదు. కనుక అది హత్య.

(బి) 'వై' అను వ్యక్తి 'ఎ’ కు తీవ్రమైన, క్షణికోద్రేకమును కలిగించును. అట్టి క్షణికోద్రేకములో 'ఎ ', 'వై' వైపు పిస్తోలును గురి పెట్టి పేల్చును. ఆయితే ప్రక్కనే 'జడ్' ఉన్నాడని గమనించకుండానే పేల్చటం వలన పిస్తోలు గుండు తగిలి 'జడ్' మరణించెను. 'ఎ ' కు 'జడ్' ను చంపాలనే ఉద్దేశ్యము లేదు మరియు అతను చనిపోయే అవకాశముందని తెలియదు. అక్కడ 'ఎ ' హత్యానేరము చేయలేదు. కాని కేవలము శిక్షార్హమైన నరవధ మాత్రమే.

(సి) 'ఎ’ అను వ్యక్తిని 'జడ్' అను ప్రభుత్వోద్యోగి చట్ట బద్ధము అరెస్టు చేయును. ఆట్టి అరెస్టుతో హఠాత్తుగా క్షణికోద్రేకమునకు గురియై 'ఎ’ 'జడ్' ను చంపును. 'జడ్' ఒక ప్రభుత్వ ఉద్యోగిగా తన విద్యుక్త ధర్మములో భాగముగా 'ఎ’ ను అరెస్టు చేసెను తప్ప, అతనిని రెచ్చకొట్టలేదు. అందువల్ల అది హత్యగా పరిగణింపబడుతుంది.

(డి) 'జడ్' అనే మేజిస్ట్రేట్ సమక్షములో 'ఎ’ సాక్షిగా హాజరయ్యెను. 'ఎ’ ఇచ్చిన వాజ్మూలములోని ఏ మాటయు నమ్ముట లేదని 'జడ్' చెప్పెను. ఆ మాటలకు 'ఎ’ సహనము కోల్పోయి, ఆ క్షణికోద్రేకములో 'జడ్' ను చంపెను; ఇది హత్య.

(ఇ) 'ఎ ' అను వ్యక్తి, 'జడ్' యొక్క ముక్కును లాగబోయెను. ఆత్మ రక్షణార్ధం 'జడ్' తన ముక్కును లాగకుండా 'ఎ ' చేతిని గట్టిగా పట్టుకొనును. తత్ఫలితముగా 'ఎ ' హఠాత్తుగా కోపోద్రిక్తుడై, ఆ క్షణికోద్రేకముగలో 'జడ్'ను చంపును. 'జడ్' చేసిన చర్య 'ఎ ' ను రెచ్చగొట్టినదిగా ఉన్నా, ఆ చర్య ఆత్మ రక్షణార్ధము చేయబడినది కనుక ఇది హత్య.

(ఎఫ్) 'జడ్' అను వ్యక్తి 'బి ' అను వ్యక్తిని కొట్టును. ఈ చర్య వలన 'బి ' కి విపరీతముగా కోపము వచ్చును. 'బి' యొక్క కోపాన్ని తన అవసరం కొరకు ఉపయోగించుకోవాలనే

ఉద్దేశ్యముతో, ప్రక్కనే ఉన్న 'ఎ ', 'జడ్' ను 'బి ' చే చంపించాలని అందు నిమిత్తం 'బి ' చేతిలో కత్తి ఉంచును. ఆ కత్తితో 'బి ' 'జడ్' ను చంపును. ఇక్కద 'బి ' శిక్షింపదగిన నరహత్య చేసినవాడగును. కాని 'ఎ' హత్యా నేరమునకు దోషి యగును.

మినహాయింపు 2: నేరస్థుడు తన కొరకు లేక తన ఆస్థి కొరకు ఆత్మ రక్షణ హక్కును సద్భావతో వినియోగించుటలో ఏ విధమైన ముందు ప్రణాళిక లేకుండ మరియు ఆత్మ రక్షణకు అవసరమైనదాని కంటే ఎక్కువ హాని చేయాలనే తలంపు లేకుండా చట్ట ప్రకారము తనకివ్వబడిన అధికారమునకు మించి ఉపయోగించి, ఎవరిపై అట్టి ఆత్మ రక్షణ హక్కు వినియోగించుకున్నాడో ఆ వ్యక్తి మరణమునకు కారణమైనప్పుడు శిక్షింపదగిన నర హత్య, హత్యగా పరిగణింపబడదు.

ఉదాహరణ

'ఎ ' అను వ్యక్తిని గుర్రము తోలు కొరడాతో కొట్టుటకు 'జడ్' ప్రయత్నించును. 'జడ్' కు తీవ్రమైన గాయము కలిగించాలన్న ఉద్దేశ్యము అతనికి లేదు. 'ఎ' అతనిని బెదిరించుటకు పిస్తోలు తీయును. ఆ పెనుగులాటలో 'జడ్', 'ఎ ' ను కొరడాతో కొట్టుటకు ప్రయత్నించును. తనకు కొరడా దెబ్బలు తగలకుండా నిరోధించాలంటే వేరే మార్గము లేదని నమ్మి 'ఎ ' సద్భావముతో 'జడ్' ను పొస్తోలుతో కాల్చును. 'జడ్' మరణించును. 'ఎ ' హత్య చేసినవాడు కాదు. కాని శిక్షింపదగిన నరహత్య చేసినవాడగును.

మినహాయింపు 3: నేరస్థుడు ఒక ప్రభుత్వోద్యోగి లేక ప్రభుత్వోద్యోగికి సహాయపడు వ్యక్తియై యుండి ప్రజలకు న్యాయము చేకూర్చే పనిని చేయునపుడు, అట్టి ప్రభుత్వోద్యోగి తన విద్యుక్త ధర్మములను సక్రమముగా నిర్వర్తించవలెనంటే, అట్టి చర్య చట్టబద్ధమని మరియు అవసరమని నమ్మి సద్భావముతో చట్ట ప్రకారము తనకు సంక్రమింపబడిన అధికారములను అధిగమించి, ఒక వ్యక్తి మరణమునకు కారణమగును మరియు మరణించిన వ్యక్తిపై ఏవిధమైన ద్వేష భావము లేనట్లయితే, అది శిక్షింపదగిన నర హత్య, హత్య కాదు.

మినహాయింపు 4: నేరస్థుడు, ఏ విధమైన ముదస్తు ప్రణాళిక లేకుండా, హఠాత్తుగా మొదలైన దెబ్బలాట వలన కోపోద్రిక్తుడై, ఘర్షణగా మారి, ఆ ఘర్షణలో నేరస్థుని అనుచిత జోక్యము లేకుండానే, సాధారణ పరిస్థితిలో ఒక వ్యక్తి మరణమునకు కారణమైనప్పుడు, అట్టి శిక్షింపదగిన నరహత్య, హత్యగా పరిగణింపబడదు.

వివరణ:- అటువంటి సందర్భములలో, ఎవరు ముందు రెచ్చగొట్టారని గాని, ఎవరు ముందుగా దాడికి దిగారనేది అప్రస్తుతము.

మినహాయింపు 5: చంపబడిన వ్యక్తి 18 సంవత్సరముల కన్న ఎక్కువ వయస్సు కలవాడై, మరణము కలుగనని తెలిసినా, అట్టి మరణమునకు స్వచ్ఛందముగా సిద్ధపడినప్పుడు, మరణించినట్లయితే, అట్టి మరణము హత్య కానేరదు.

ఉదాహరణ

'ఎ ' అను వ్యక్తి, 18 సంవత్సరముల కన్న తక్కువ వయస్సు గల 'జడ్' ను స్వచ్ఛందముగా ఆత్మహత్య చేసుకోవలసిందిగా పురిగొల్పును. ఇక్కడ 'జడ్' చిన్న వాడగుటచే, తనంతతాను మరణించుటకు అంగీకారమునిచ్చుటకు అశక్తుడైనందు వలన ఆత్మహత్యకు పాల్పడును. కనుకు 'ఎ ' హత్యను ప్రేరేపించిన వాడగును.

302. హత్య చేసినందుకు శిక్ష

హత్య చేసిన వ్యక్తి ఎవరైనా, మరణ శిక్షతో గాని, యావజ్జీవ కారాగార శిక్షతో గాని శిక్షింపబడును మరియు జరిమానా కూడా విధింపబడును.

304. హత్యగా పరిగణింపదగని ఉద్దేశపూరిత హత్య హత్యగా పరిగణింపదగని హత్యను చేసిన వారెవరైనను, అట్టి చర్యను చంపాలనే ఉద్దేశ్యంతోగాని, లేక అట్టి శారీరక గాయము మరణమునకు దారి తీయునని తెలిసియుండి చేసినచో, అట్టి వ్యక్తి యావజ్జీవ కారాగారా

శిక్షతోగాని, లేక పది సంవత్సరముల వరకు కఠిన లేక సాధారణ జైలు శిక్షతో గాని శిక్షింపబడును మరియు జరిమాన కూడా విధింపబడును. లేక

అట్టి చర్య మరణము కలిగించగలదని తెలిసియున్నప్పటికి, అయితే చంపాలనే ఉద్దేశ్యము లేకుండానే, లేదా అట్టి శారీరక గాయము ప్రాణము తీయునంతటి తీవ్రమైనదని తెలియకనే అట్టి చర్యను చేసినచో, అట్టి వ్యక్తి పది సంవత్సరముల వరకు కఠిన లేక సాధారణ జైలు శిక్షతో గాని, జరిమానాతో గాని లేక రెండింటితో గాని శిక్షింపబడును.

12. ప్రస్తుత కేసు యొక్క వాస్తవ పరిస్థితులన్నీ పరిశీలించాక ఐ.పి.సి. సెక్షన్ 300 క్రింద పేర్కొన్న మినహాయింపుల పరిధిలో అప్పీలుదారు తరపున ప్రతిపదించిన అంశాలు వర్తించవు. ఇంకా, అప్పీలుదారు ఇచ్చిన పురుగుమందు త్రాగి, మరణించినవారి నుండి ఎటువంటి సమ్మతి లేనప్పుడు గురుస్వామి పిళ్ళై లో (ఉల్లేఖించిన), తండ్రి తన మైనర్ కుమార్తెను బ్లేడుతో గొంతు కోసి చంపి, తను కూడా ఆత్మహత్య ప్రయత్నం చేసాడు. విచారణ సమయంలో తండ్రీ కూతుళ్ళిద్దరూ కలిసి తమ ప్రాణాలు తీసుకోవాలనే ఉమ్మడి నిర్ణయం తీసుకున్నట్లు తేలింది. ఆ పరిస్థితులలో వారిద్దరి మానసిక స్థితి, సామాజిక స్థితి, ఆర్థికస్థితి మరియు అప్పుడున్నటువంటి, పరిస్థితులున్నీ పరిశీలించి, హైకోర్టు సెక్షన్ 302 ఐ.పి.సి. క్రింద శిక్షను, సెక్షన్ 304, 1 వ భాగం క్రింద మారుస్తూ శిక్ష ఖరారు చేస్తూ లాభం చేకుర్చింది.

13. ఇదే విధంగా, "సుయంబుక్కాని" (ఉల్లెఖించిన) కేసులో ఘటన జరిగటానికి దారి తీసే సంఘతనకు ముందు నిందితుడు తన భార్యను తిట్టి, బాగా కొట్టేవాడని, ఆ దురద్రుష్టకరమైన సంఘటనకు ముందురోజు విపరీతంగా కొట్టి హింసించటం వల్ల ఆమె తక్షణం ఉద్రిక్తతలకు లోనైంది. ఘటనా దినం కూడా పొద్దున్న, మధ్యాహ్నం కూడా ఆమెని తిట్టి కొట్టటంతో కోపోద్రిక్తురాలై తన పిల్లలిద్దరి పాటు ప్రాణాలు తీసుకోవాలని నిర్ణయించుకొని బావిలోకి దూకింది. వారందరిని బైటకు తీయగా, పిల్లలిద్దరు మరణించారు, ఆమెను రక్షించారు. సెక్షన్ 302 ఐ.పి.సి. మరియు సెక్షన్ 309 ఐ.పి.సి. రెండింటికి దోషిగా శిక్ష విధించారు. ఇక్కడ ముఖ్యమైన వ్రాసి పెట్టుకోవల్సిన విషయమేమిటంటే, పొస్టుమార్టం సమయంలో పిల్లలిద్దరి ఒంటిమీద గోకుడు గాయాలున్నట్లు వెల్లడైంది, ఎందుకంటే వాళ్ళ తండ్రి వాళ్ళను కూడా కొట్టి హింసించేవాడు కాబట్టి.

అంతేకాకుండా నిందితురాలి వైద్య పరీక్షల్లో ఆమె ఒంటిపై గాయాలున్నట్లు వెల్లడైంది మరియు ఆమె తను చనిపోతూ, తన పిల్లల్ని అనాధలుగా చేసి చావలేక, వారు ఎవరి మీద భారం కాకూడదని తనతో పాటు వాళ్ళ ప్రాణాలు తీసుకోవాలనే నిర్ణయం తీసుకుందని వాదించారు.

14. అందువల్ల, అప్పీలుదారు తమ వాదనలలో ఆధార పడ్డ పై రెండు కేసులు వారి కేసు పరిస్థితులకి విరుద్ధంగా ఉన్నాయి. ఇదే విషయాన్ని హైకోర్ట్ గుర్తించింది. ఇక ఈ విషయాన్ని ముందుకు సాగించనక్కర్లేదు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం వర్సెస్ రాయవరపు పున్నయ్య (1976) 4 ఎస్.సి.సి. 382, వల్ల కూడ అప్పీలుదారు కేసుకి ప్రయోజనం లేదు. అదే విధంగా, ఉత్తరాఖండ్ రాష్ట్రంంమ్ వర్సెస్ సచేంద్ర సింగ్ రావత్ (2022) 4 ఎస్.సి.సి. 227 వల్ల కూడ.

15. వీటన్నింటి వల్ల, శిక్షను సెక్షన్ 302 ఐ.పి.సి. నుండి సెక్షన్ 304 1 వ భాగం క్రింద మార్చటానికి న్యాయస్థానం ఒప్పుకోవటం లేదు.

16. అయినప్పతికీ, ముందస్తు విడుదల విషయానికి సంబంధించి, జీవిత ఖైదీల విషయంలో కనీసం పదేళ్ళు జైలు శిక్ష అనుభవించిన ఖైదీలను ముందస్తు చేయవచ్చే విషయంలో ది.25.02.2018 నాతికి ఎటువంటి వివాదం లేదు మరియు అటువంటి ప్రయోజనం కోసం జీ.వో.(ఎం.ఎస్.) నెం.64, ది.01.02.2018 ప్రకారం రాష్ట్ర స్థాయి కమిటీకి సిఫార్సు చేసే అధికారం ఉంది. ప్రస్తుత కేసులో అప్పీలుదారు తన అక్రమ సంబంధం ఎటువంటి ఆటంకం లేకుండా కొనసాగించేందుకు తన ఇద్దరు కుమారులకు విషం పెట్టి క్రూరంగా మరియు పాశవికంగా హత్య చేసింది అని, అప్పీలుదారు ముందస్తు విడుదలకు రాష్ట్రస్థాయి కమిటీ సిఫార్సును ప్రభుత్వం తిరస్కరించింది.

17. ఇక్కడ ఆపుతూ, అప్పీలుదారు తన అక్రమ సంబంధం కొనసాగింపు కోసం తన పిల్లల్ని హత్య చేయలేదని న్యాయస్థానం అభిప్రాయ పడింది. అందుకు విరుద్ధం, ఆమె తన ప్రియుడితో పెట్టుకున్న అక్రమ సంబంధం కొనసాగించాలని కాదని, తన పిల్లలతో పాటు ఆత్మ హత్యకు యత్నించిదని, అంతే కకుండా, ఆమె తమ ప్రియుడితో గొడవపడటం వల్ల నిరాశ మరియు విరక్తి చెందిందని ఈ న్యాయస్థానం సమాజానికి నీతిశాస్త్రం మరియు నైతికతల మీద

ప్రబోధించే సంస్థ కాదని ఈ విషయంలో న్యాయ శాస్త్ర ఉనికికి కట్టుబడి అంతకుమించి ఇంకేమీ చెప్పలేమన్నారు.

18. ఇది చెప్పాక, ఈ నేరాన్ని క్రూరం మరియు పాశవికం అని వర్గీకరించలేము ఎందుకంటే అప్పీలుదారు స్వయం తన ప్రాణాలు తీసుకోబోయిందని కాని చివరిక్షణంలో ఆమె మేనకోడలు వచ్చి రక్షించింది. అంతేకకుండా, 16.02.2018 నాటి లెటర్ నెంబర్ 4369/పి.ఎస్.1/ 2018 ద్వారా అడిషినల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు/ జైళ్ళ ఇన్స్పెక్టర్ జనరల్ పంపిన రాష్ట్ర స్థాయి కమిటీ సిఫార్సులో ఆమె తిరుగులేని ప్రతిబింబ ప్రవర్తనతో పాటు ఇప్పటికే ఆమె అనుభవించిన సుదీర్ఘ జైలు శిక్షను కూడ పేర్కొంది.

19. అందువల్ల, అప్పీలుదారు ముందస్తు విడుదలకు రాష్ట్రస్థాయి కమిటీ సిఫార్సును ప్రభుత్వం ఆమోదించక పోవటానికి సరైన కారణం/ సమర్థనీయమైన ఆధారం లేదని ఈ న్యాయస్థానం భావిస్తోంది. ఈ నేరం గురించి, ఈ న్యాయస్థానం పట్టించుకోక పోలేదు. అప్పీలుదారు (తల్లి) ఇప్పటికే విధి యొక్క క్రూరమైన చేతుల్లో శిక్షింపబదిందన్నారు. అందువల్ల న్యాయస్థానం ఈ పరిధిలోకి వెళ్ళకుండా తప్పించు కోవాలను కుంటోందన్నారు.

20. పైన పేర్కొన్న కారణాల వల్ల, తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం యొక్క జీ.వో. (డి) నెం. 1127 ది.24.09.2019, హోంశాఖ (కారాగారం-4), అప్పీలుదారు ముందస్తు విడుదల చేయాలనే అభ్యర్థనను తిరస్కరిస్తూ ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్సి సంతకంతో ఉన్న ఉత్తర్వును రద్దు చేయటమైనది.

21. ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్సి సంతకంతో హోంశాఖ (కారాగారం-4) 01.02.2018 న జారీ చేసిన జీ.వో. నెం.64 ప్రకారం ముందస్తు విడుదల యొక్క ప్రయోజనాన్ని అప్పీలుదారు పొందవచ్చని నిర్ణయించటమైనది.

22. దీని ప్రకారం, అప్పీలుదారు వేరే ఏ కేసులో అవసరం లేనట్లైతే తక్షణమే విడుదల చేయాలని ఆదేశించటమైనది.

23. అప్పీలు పైన చెప్పబడిన నిబంధనల ప్రకారం పరిష్కరించబడినది.

అప్పీలు పరిష్కరించబడినది.